

# ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను నాణ్యతతో నిర్మించాలి

ఉట్నూర్‌లో మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 28 జనవరి 2025 | ■ 11 పేజీలు




8

# మహా పూజకు వేళాయె

- దక్కన్‌పీఠ భూమి ఆదివాసీల ఆరాధ్య దైవం..
- నేడు రాత్రి నాగోబాకు గంగాజలంతో మహాపూజ
- కొండకోనల్లో వెలసిన శేషనాగు స్వరూపుడు..
- ఇప్పటికే చేరుకున్న మెస్రం వంశీయులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు ■ 31న దర్బార్
- హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు సీతక్క, సురేఖ
- 600 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు
- 100 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- జాతర శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

కొండకోనల్లో వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా.. ప్రతీ ఏటా పుష్య అమావాస్య సందర్భంగా జరిగే ఈ జాతరకు ఎంతో విశిష్టత ఉంది.. ఆరు రాష్ట్రాలకు చెందిన గిరిజనులు లక్షలాదిగా ఆలయానికి తరలివస్తారు. మెస్రం వంశీయులు కేస్లాపూర్ గ్రామంలోని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరించుకుని మంగళవారం రాత్రి 10:30 గంటలకు పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే జాతర ఫిబ్రవరి 4వరకు కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ఈ నెల 31న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ విచ్చేయనున్నారు. ఆలయ సమీపంలో హెలీప్యాడ్ను సైతం సిద్ధం చేశారు. మరోవైపు పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.



4

కోట్లాది రూపాయల నిధులతో

# గ్రామాల అభివృద్ధి

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- అర్హులైన ప్రతీ ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయి..
- మన సంస్కృతి, సంప్రదాలను మరువద్దు..
- ఖానాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో నూతనంగా రోడ్ల నిర్మాణం
- విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి
- సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడి లాభాలు..
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా నిధులను మంజూరు చేయించి, ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం సిరికొండ మండలంలోని వాయిపెట్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో జరుగుతున్న వాలీబాల్ పోటీలను తిలకించి, కాసేపు వారితో ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామని అన్నారు.

వివరాలు 7లో



# విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు గల భోజనం అందించాలి
- గోడవెల్లి ఎంజీపీస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమవసతిగృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమారం జిల్లాకేంద్రంలోని గోడ వెల్లి ఎంజీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, సరుకుల నిలువ, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు.

పదోన్నతితో..

4లో

# మరింత బాధ్యత

- క్రమ శిక్షణ, అంకిత భావం, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తించాలి
- పోలీసు శాఖపై నమ్మకాన్ని పెంచాలి ■ ఆర్యోగంపై శ్రద్ధ వహించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



ఆదిలాబాద్‌లో ప్రారంభమైన

# సీఎం ప్రజావాణి కార్యక్రమం

- సీఎం ప్రజావాణికి తొలి రోజు 85 దరఖాస్తులు..
- క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన ప్రభుత్వం
- ప్రజల్లో అవగాహన లేక తొలి రోజు తక్కువ అర్జీలు -7

వివరాలు 12లో

వంద రోజుల్లో అభివృద్ధి

# చేసి చూపిస్తా

- బీసీలు రాజ్యాధికారంలోకి రావాలి..
- సర్పంచ్‌లుగా ప్రజాశాంతి పార్టీ వారిని గెలిపించండి
- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ.పాల్
- తాజా మాజీ సర్పంచులతో నిర్మల్‌లో సమావేశం

సర్పంచ్‌లుగా ప్రజాశాంతి పార్టీ తరపున నిలబడి గెలిస్తే ఆ గ్రామాన్ని వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏ.పాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో తాజా మాజీ సర్పంచులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు.







# వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన..
# వద్దురా నాయనా రేవంత్ రెడ్డి పాలన..!

■ వినూత్న రీతిలో ముఖరా(కె) గ్రామస్తుల నిరసన ■ ఆరు గ్యారెంటీలు బోగస్ అని నినాదాలు

**ఇచ్చోడ, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
సమష్టి కృషితో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచారు. ఇచ్చోడ మండలం ముఖరా(కె) గ్రామస్తులు. వారు ఏ కార్యక్రమం చేపట్టినా వినూత్నంగానే ఉంటుంది. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై వినూత్నంగా తమ నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కాంగ్రెస్ సంవత్సరకాల పాలనలో ప్రజలు విసుగు చెందారని ఆరోపిస్తూ 'వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన వద్దురా నాయనా రేవంత్ రెడ్డి పాలన' అంటూ గ్రామంలో ఫ్లెక్సీ పెట్టి నిరసన వ్యక్తం చేశారు. 26 జనవరి నుంచి ప్రతి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇప్పుడేమో మండలానికి ఒక గ్రామమే ఎంపిక చేయడం చాలా అన్యాయమని విమర్శించారు. తాము అధికారంలో వచ్చాక 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 13 నెలలు అవుతున్నా ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అని రైతు భరోసా బాకీ, తులం బంగారం బాకీ, రైతు రుణమాఫీ బాకీ, మహాలక్ష్మి బాకీ, పింఛన్ బాకీ, 2లక్షల ఉద్యోగాలు బాకీ, ఆరు గ్యారంటీలు బోగస్ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామానికే పథకాలు ఇస్తామంటే మిగిలిన గ్రామాలు మీకు ఓటు వెయ్యలేదా అని ప్రశ్నించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా? లేక మండలానికి ఒక గ్రామానికే ముఖ్యమంత్రివా అంటూ నిలదీశారు. వెంటనే అందరికి ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతి గ్రామంలో ఇలాగే ఆరు గ్యారెంటిలపై నిలదీస్తామని హెచ్చరించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 13 నెలలైనా హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న సీఎం భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. బాండ్ పేపర్లు, అఫిడవిడ్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారని మండిపడ్డారు. కాగా, ఇప్పుడీ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కార్యక్రమంలో గాడ్గే మీనాక్షి, గాడ్గే సుభాష్, రైతులు తిరుపతి, విఠల్, దత్త, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పక్షి ప్రేమికుడికి ఘన సన్మానం



**ఇచ్చోడ, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోథ్‌కు చెందిన జక్కుల వెంకటేష్ పక్షులకు, ప్రకృతికి చేస్తున్న సేవలకు గాను నిర్మల్ లోని వాసవి విద్యా విహార్‌లో విద్యా సంస్థల చైర్మన్, మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. వెంకటేష్ తాను చేసిన సేవా కార్యక్రమాలను స్పైరల్ బుక్‌లో చూసి ప్రశంచారు. ఆంధ్రలో కూడా వరి కుచ్చులు ఏర్పాటు చేస్తారని అన్నారు. బర్డ్ ఫీడర్‌ను లక్ష్మీనారాయణకు బహుకరించారు. కార్యక్రమంలో వాసవి విద్యా సంస్థల చైర్మన్ ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు రావలసిన, పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో ధర్నా చేపట్టారు. అంతకు ముందు కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కేశవ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. వారికి రావలసిన ఫీజ్ రీయంబర్స్ మెంట్, పెండింగ్ స్కాలర్ షిప్ లు విడుదల చేయకపోవడంతో ఆయా కళాశాలల యాజమన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి మెమోరండం అందజేశారు.




# క్రీడల అభివృద్ధికి కృషి చేయండి




**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డిని ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి కలిశారు. సోమవారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పోర్ట్స్ స్కూల్లో ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయాలన్నారు.

# గంజాయిని కాల్చేశారు..

**ఇచ్చోడ, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. సోమవారం ఇచ్చోడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 2.469 గంజాయిని, ఉట్నూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పట్టుబడ్డ 7.9గంజాయిని, 356 గంజాయి మొక్కలను నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలోని మెడికేర్ సర్వీసెస్ సెంటర్‌లో దహనం చేసినట్లు ప్రోహిబిషన్ ఎస్సై జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.



# బాసర ట్రిపుల్ ఐటీ ఉద్యోగుల ఆందోళన




**ముథోల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
తమ డిమాండ్లను నెరవేర్చాలని బాసర ట్రిపుల్ ఐటీలో ఉద్యోగులు ఆందోళనకు దిగారు. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో ఉద్యోగులు నిరసన బాట పట్టారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కళాశాల ప్రధాన ద్వారాం ముందు బైటాయించి, ఆందోళన చేశారు. గత 15 సంవత్సరాల నుంచి ట్రిపుల్ ఐటీలో కాంట్రాలక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా విధులు నిర్వహిస్తున్నామని, అయినా మాపై ప్రభుత్వాలకు దయ కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమని చిన్నచూపు చూసిందని, ఈ ప్రభుత్వం ఐనా మా బాధలు పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆందోళన చేస్తూ సుమారు గంటసేపు ఎండలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
# డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**సారంగాపూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
మండలోని చించోలి(బి) గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అనసూయ దంపతులు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొన్న డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వీరి వెంటా.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ, నర్సయ్య, వెంకట రమణ రెడ్డి, పోతరెడ్డి, విలాస్‌రావ్, ముత్యం రెడ్డి, నవీన్ రెడ్డి, భోజాన్న, బొమ్మెడ సత్యం, రాజ్ కుమార్, షఫీ, లింగారెడ్డి, రవి రెడ్డిలు ఉన్నారు.



# విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆందోళన

**బెల్లంపల్లి, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీ వాసులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ ఆ బస్తీ వాసులు ధర్నాకు దిగారు. సింగరేణి యాజమాన్యం గతంలో బెల్లంపల్లిలో తొలగించిన విద్యుత్ కనెక్షన్లను తిరిగి ఇవ్వాలని సింగరేణి విద్యుత్ విభానికి చేసిన ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం ఈ విషయంపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ మందమర్రి జీఎం దేవేందర్ తో మాట్లాడారు. ఈమేరకు పట్టణంలో సింగరేణి ఇళ్లకు తొలగించిన విద్యుత్ ను పునరుద్ధరించారు. అయితే కన్నాల బస్తీ వాసులు ఏమి పాపం చేశారో కానీ ఇప్పటికీ కొన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఇది స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంతకాలం కన్నాల బస్తీ వాసులు ఇప్పటికీ అంధకారంలో ఉంటున్నారు. విద్యుత్ కనెక్షన్ ఇపుడో అప్పుడో ఇస్తారని ఎదురుచూసి విసిగిపోయిన కార్మిక కుటుంబాలు బెల్లంపల్లి విద్యుత్ విభాగం కార్యాలయం చేరుకుని ఆందోళనకు దిగారు. కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులతో ప్రజలు గొడవకు దిగారు. అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డారు. వెంటనే పవర్ ఇవ్వాలని అధికారులకు తమ గోడును వినిపించారు. తొలగించిన విద్యుత్ కనెక్షన్లను వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన.



చేస్తే గొడవ చేస్తామని హెచ్చరించా రు. దీంతో దానికి అధికారులు శీఘ్రగతిన కరెంటును పునరుద్ధరిస్తా మని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కోట్ల సురేష్, ముస్లిం, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అ అమానుల్లా ఖాన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.





### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల

# సమన్వయంతో పని చేయాలి

■ సమస్యలు ఆలకించి.. అర్జీలు స్వీకరించి ■ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన పేరోజ బాను తన భర్త సౌదీ అరేబియా దేశానికి ఉపాధి కొరకు వెళ్లి ఇటీవల ఇంటికి వచ్చాడని, వచ్చిన నెల రోజులకే క్యాన్సర్ కారణంగా మృతి చెందారని, ప్రభుత్వ జి.ఓ. 216 ప్రకారం పరిహారం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన రామగిరి నాగమణి గత సంవత్సరాలుగా తాము కిరాయి ఇంట్లో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన నాగరాజు నాగమణి, భీమారం మండల కేంద్రానికి చెందిన మాటేటి మల్లికలు తమ తండ్రికి సంబంధించిన భూమిని తమకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, వీటిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన తోకల హనుమంతు తనకు రాజారాం గ్రామ శివారులో ఉన్న భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకొనగా కోర్టు ద్వారా తాను తిరిగి పొందానని, ఇట్టి భూమిని రెవెన్యూ రికార్డులలో తన పేరిట నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి. హేమలత తాను ప్రభుత్వ జి.ఓ. 59 ప్రకారం ఇంటితో సహా భూమిని పొందానని, తనకు సంబంధిత పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మహమ్మద్ అహ్మద్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి కొలతలు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖ సంబంధించిన డైరీ-2025ను అధికారులు, చెన్నూర్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి. చంద్రకళ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సహాయం అందించడానికి జిల్లాలోని 12 స్వచ్ఛంద సేవా సంస్థలు ఉమ్మడిగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాయి. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సోమవారం హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందజేస్తామన్నారు. సూపరింటెండెంట్ అశోక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త స్కీమ్ వద్దు పాత స్కీమే ముద్దు

**దండేపల్లి, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యూపీఎస్ (గెజిట్ విడుదల చేసింది) దానిని వ్యతిరేకిస్తూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ యూపీఎస్ లో చేర్చొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపీఎస్ ఇవ్వాలని సోమవారం దండేపల్లి మండలం తహసీల్దార్ సంధ్యరాణికి వినతి పత్రం అందజేశారు.



### నిర్మల్ పురపాలక ప్రత్యేక అధికారిగా

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ మున్సిపల్ ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ, నిర్మల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, నిర్మల్ మున్సిపాలిటీను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమయానికి అన్ని రకాల పన్నుల వసూలును పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ మున్సిపాలిటీకి ప్రగతికి సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ హరిభువన్, పట్టణ ప్రణాళిక అధికారి హరీష్, ఆర్వో అనూఫ్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చట్టాలపైన అవగాహన




**కాగజ్‌నగర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్ కాగజ్‌నగర్ మండలం చింతగూలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాగాజ్‌నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునిత మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్.మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, సైబర్ క్రైమ్ 1930 కు డయల్ చేయాలని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షీటీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565కు సంప్రదించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది షీటీం సభ్యులు సునీత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా నుంచి ఉత్పత్తుల ఎగుమతి

## శాతాన్ని పెంపొందించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, ఉద్యానవన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, బ్యాంకింగ్, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా ఉత్పత్తుల ఎగుమతి అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, పరిశ్రమల రంగాలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేస్తూనే అధిక మొత్తంలో ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఉత్పత్తుల ఎగుమతిని పెంచే విధంగా అధికారులు కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. మామిడి, వరిధాన్యం ఎగుమతులపై అధిక దృష్టి సారించాలని, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్-స్టోరేజ్ సెంటర్లను ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద కార్పెంటర్, బోట్ మేకర్, బ్లాక్స్మిత్, పనిముట్ల తయారీ, లాక్ స్మిత్, శిల్పకారులు, స్వర్ణకారులు, కుమ్మరులు, పాదరక్షల తయారీ, మేస్త్రీలు, బుట్టల తయారీ, దర్జీలు, దోభిలు, మంగలి ఇతర వృత్తులకు సంబంధించి ఆర్థిక చేయూత అందించడం ద్వారా కులవృత్తుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు నిర్భయంగా సంప్రదించాలి

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను తమకు నేరుగా సమర్పించాలని, మూడో వ్యక్తి ప్రమేయం అవసరం లేదని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు సమర్పించిన ఆర్జీలను ఎస్పీ సంబంధిత ఎస్సై సీఐలను ఫోన్ ద్వారా తెలియజేసి ఆ ఫిర్యాదులను పంపించారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి తగు సూచనలు సలహాలను ఇచ్చారు. ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు సహకరిస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

- మన సంస్కృతి, సంప్రదాలను మరువద్దు..
- ఖానాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో నూతనంగా రోడ్ల నిర్మాణం
- విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి
- రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి..
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

## ప్రజల అవసరాలను గుర్తించి

# కోట్లాది రూ.నిధులతో గ్రామాల అభివృద్ధి











**సిరికొండ, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా నిధులను మంజూరు చేయించి, ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం సిరికొండ మండలంలోని వాయిపెట్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వాలీబాల్ పోటీలను తిలకించి, ఆటను ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గంలో పలు గ్రామాలలో 15 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిధులను తెప్పించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.అభివృద్ధి పనుల కోసం త్వరలో 36 కోట్లు రూపాయలు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఇంద్రవెల్లి నుండి వడగావ్, కేస్లాపూర్ నుండి దస్నాపూర్, పిప్రి నుండి మెయిన్ రోడ్డు, యెందా నుండి నర్సాపూర్ వరకు రోడ్డు వేస్తామన్నారు. అసెంబ్లీలో అల్లంపల్లితో పాటు వాయిపేట్ గ్రామాల అభివృద్ధికి గళం విప్పామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం..**

తరాలు మారుతున్న కొద్దీ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరం యువకులు మరిచిపోతున్నారని, సంస్కృతి సంప్రదాయాలే ఓ జాతి ఉనికికి చిహ్నాలు అని తెలిపారు. ఏళ్లుగా పాటిస్తున్న ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాయి సెంటర్ పెద్దలు, గ్రామ పటేళ్లు నేటి యువతకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలని సూచించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు. గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి..**

వ్యవసాయ పొలాలలో రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గి, భూమికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు తమ పంట పొలాలలో రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల మానవ మనుగడకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. రోగాల బారిన పడకుండా ఉండాలంటే రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని, దీంతో భూసారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు, మహంకాళి ఆలయ పూజారి కినక శంభు మహారాజ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్,జనవరి27(ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణ మాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందిన, ప్రత్యేకాధికారులంతా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, పదవతరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించాలన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షా ఫలితాల వివరాలను అందజేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది శనివారాలు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలాల్లో పిహెచ్‌సిలు, సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు.

## పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు

**- 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐలుగా, ఇద్దరు ఏఆర్ హెడ్**
**- కానిస్టేబుల్‌లకు ఏఆర్ఎస్ఐలుగా పదోన్నతి**
**- పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది - సీపీ శ్రీనివాస్**



**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో లి10 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఎస్ఐ లుగా, ఇద్దరు ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ లకు ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆయన కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ ప్రత్యేకాధికారిగా దీపక్ తివారి

**కాగజ్‌నగర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

పురపాలక సంఘాల పాలకవర్గం పదవీకాలం ఈ నెల 26వ తేదీతో ముగిసినందున జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ మున్సిపాలిటీల పాలకవర్గ పదవీకాలం ముగిసినందున ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తాం






■ ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటాం ■ అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ■ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

పారదర్శకంగా నాలుగు సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని, ఎవ్వరికీ అన్యాయం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 సంక్షేమ పథకాలను అమలు చేసిందని, అర్హులైన వారికి 100శాతం పథకాలు పారదర్శకంగా అమలు అవుతాయని స్పష్టం చేశారు. నిరుపేదలకు మొదటిగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. రైతు ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ పనులలో 2023-24 సంవత్సరాల్లో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని, అలాంటి వారికే ఈ పథకం వర్తిస్తుందన్నారు.రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. పట్టా ఉండి సాగులో ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా పథకం అందుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, ప్రతి పేదవాడికి 100శాతం సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మొద్దని అన్నారు. కొంత మంది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గంగాపూర్ జాతరను విజయవంతం చేయాలి

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వచ్చేనెల 11నుంచి 13వరకు జరిగే వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖాధికారులు, నాయకులు, కమిటీసభ్యులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీఎమ్మెల్యే ఆత్రంసక్కు, బాలేష్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్ రావును ఆయననివాసానికి వెళ్లి జాతర ఆహ్వానపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయ కులు బాలేష్‌గౌడ్, జయరాం, రమేష్, సుదర్శన్, గంటుమేర, వి మలేష్, మురళీ, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుల నరేష్ రిమాండ్

**బెజ్జూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన డుబ్బుల నరేష్ ను రిమాండ్ పై జైలుకు తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నరేష్ యాక్సిడెంట్ కేసులో కోర్టుకు హాజరు కానందున నాన్బెలబుల్ వారెంట్ ఇష్యూ అయింది. సోమవారం అతనిని అరెస్టు చేసి సిర్పూర్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ జారీ చేశారు. అతనిని జైలుకుతరలించినట్లు తెలిపారు.

## 31లోగా దరఖాస్తులను సమర్పించాలి

**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

క్రిస్టియన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇటీవల ఇంద్రమ్మ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే తేది: 31-01-2025 లోగా జిల్లా అల్ప సంఖ్యకుల సంక్షేమ శాఖ కార్యాలయం కలెక్టరేట్ భవనం నిర్మల్ లో సంప్రదించి తమ పత్రాలను అందజేయాలని జిల్లా అధికారి ఆర్. మోహన్ సింగ్ తెలిపారు.

## కోసిని పంచాయతీ కార్యదర్శిపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**కాగజ్‌నగర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంఏ సలీం గ్రామస్తులపై పక్షపాతం చూపిస్తున్నాడని ఆరోపిస్తూ సోమవారం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కోసిని గ్రామంలో సర్వేలో కార్యదర్శి అవకతవకలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. వెంటనే రీ సర్వే చేసి అర్హులందరికీ పథకాలు అందజేయాలని కోరారు. గ్రామపటేల్ హన్మంతు, వెంకటస్వామి, ఎండీ మక్బూల్ తదితరులు ఉన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



### తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించిన పీఆర్టీయూటీఎస్ సభ్యులు

**కాగజ్‌నగర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

పాత పెన్షన్ విధా నాన్ని పునరుద్ధరించాలని కోరుతూ కాగజ్‌నగర్ తహసీ ల్దార్‌కు సోమవారం పీఆర్టీయూటీఎస్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. 2004నుంచి ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరి పెన్షన్‌స్కీం స్థానంలో యునైటెడ్ పెన్షన్‌స్కీంను కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం పూర్తి పెన్షన్ పొందే అవకా శాన్ని కోల్పోయామని పీఆర్టీటీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్, యుపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని తహసీల్దార్‌కు పీఆర్టీ యూటీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చి న హామీమేరకు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎనగంటి బిక్షపతి, జాడి దేవాజి, బాలునాయక్, ముంజంపల్లి రమేష్, ధనలక్ష్మి, చంద్రశేఖర్, తరన్ గైన్, మంగతాయారు,ఇందూర్‌కార్ వికాస్, దోకె దామోదర్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



## నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలి

### ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

నేర నియంత్రణకు పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో విచారణ పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసునమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా పనిచేయాలని ఆదేశించారు. కమ్యూనిటి పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో సీసీటీవీలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అదే మహిళల భద్రతకు భరోసా కల్పిస్తూ వారి రక్షణే ధ్యేయంగా కృషి చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి జూదం, బియ్యం రవాణా అక్రమార్కుల పై పీడీ యాక్ట్ ను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన క్రిమినల్ చట్టాలు అనే పుస్తకాల్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్హెచ్‌ఓలకి ఎస్పీ అందజేశారు. జిల్లా ఏఎస్పీలు ప్రభాకర రావు, చిత్తరంజన్, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం తదితరులున్నారు.



## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

**ఉట్నూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీవో వసంతరావు సంబంధిత అధికా రులకు తెలిపారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. లింగపూర్ మండలం మల్కాగూడ గ్రామానికి చెందిన కొడప మారు తన పొలానికి త్రిఫెజ్ విద్యుత్ ఇప్పించమని, ఆసిఫాబాద్ మండలం దేగాం గ్రామానికి చెందిన పోచమ్మ తన కు బోర్ వెల్ మంజూరు చేయించామని,ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన గేడం దేవరావు తన టెంట్ హౌస్ లోన్ మంజూరు కల్పించామని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో ఏపిఒ మెస్రం మనోహర్,పీహెచ్ఓ సందీప్ కుమార్,ఏఒ దామోదర్ స్వామి, (పేసాకోఆర్డినేటర్) వసంతరావు, మేనేజర్, జెడిఎమ్ నాగభూషణం డిపిఒ ప్రవీణ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జంగుబాయికి మొక్కులు

**■ తరలివచ్చిన భక్తులు ■ నేడు కేస్లాపూర్‌కు అమ్మవారు ■ ముగియనున్న ఉత్సవాలు ■ రావిచెట్టుకు పూజలు**





**కెరామెరి, జనవరి 27 (ప్రభాత సమాచారం)** మండలంలోని మహారాజ్గూడ సమీపంలో ఈనెల 1 నుంచి ప్రారంభమైన జంగుబాయి ఉత్సవాలు ముగియనున్నాయి. బుధవారం నుంచి ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్లో నాగోబా పూజ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి జంగుబాయి అమ్మవారు కేస్లాపూర్కు చేరడంతో ఉత్సవాలు ముగు స్తాయి. ముగింపు సందర్భంగా సోమవారం ఉమ్మడి జిల్లాతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి జంగుబాయిని దర్శించుకుని పూజలు చేశారు. మొక్కు చెల్లించుకున్నారు. సుమారు 316 మేళంలు అమ్మవారిని దర్శించుకున్నాయి. ఇప్పటివరకు 2.10 లక్షల మందికి పైగా దర్శించుకున్నట్లు ఆలయ కమిటీసభ్యులు శ్యాంరావు, మరప బాజీరావు తెలిపారు.

**నేడు దేవతల విగ్రహాల శుద్ధీకరణ...**

మంగళవారం సాయంత్రం కపిలయి, సిద్దికస, దారికస, విజ్జకస, టొప్లకస ప్రాంతాల్లో గల పవిత్ర నదుల్లో నుంచి గంగాజలాన్ని తీసు వచ్చి దేవతా విగ్రహాలను శుద్ధిచేస్తారు. తర్వాత నాగోబా పూజకు అమ్మవారు వెళ్లనుండడంతో అదే రోజు చివరిగా కటోడాలు ఖరారు చేశారు. దేవతల శుద్ధితో జంగుబాయి ఉత్సవాలు ముగుస్తాయి.

## కోల్ ఇండియా హాకీ పోటీలకు ఎంపిక



**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)** ఈ నెల 28 నుంచి మధ్యప్రదేశ్లోని సింగ్రోలి పట్టణంలో జరిగే కోల్ ఇంది యా హాకీ పోటీలకు శ్రీరాంపూర్ చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. సింగరేణి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టులో వీరు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల జరి గిన కంపెనీ స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో శ్రీరాంపూర్ నుంచి తోట సురేష్, ఎద్దు సదయ్య, తిరుపతి, జీ.నరేందర్ ఎల్.రాజేష్ ఉన్నారు.

## చుక్కల దుప్పిని చంపిన కేసులో ఇద్దరికి బెయిల్

**చెన్నూరు, జనవరి 27 (ప్రభాత సమాచారం)** చుక్కల దుప్పిని చంపిన కేసులో ఇద్దరికి సొంత పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. మండలంలోని శివలింగాపూర్‌కు చెందిన బోయప్రసాద్, నక్క మహేందర్, ఊరటి పోచంలు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి చుక్కల దుప్పిని హత మార్చారు. ఈనెల 24న రాత్రి సమయంలో నక్క మహేందర్ ఇంట్లో దుప్పిని కోసి పోగులు వేస్తుండగా అటవీ అధికారులు దాడి చేసి ప్రసాద్, మహేందర్‌ను పట్టుకున్నారు. పొచం పరారీలో పట్టుకున్న ఇద్దరిని సోమవారం మంచిర్యాల కోర్టులో హాజరుపర్చగా సొంత పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. డిప్యూటి రేంజ్ అధికారి ప్రభాకర్, బీట్ అధికారి స్వప్న, సెక్షన్ అధికారులు రాజేష్, చంద్రమోహన్, సిబ్బంది ఉన్నారు.

## తుపాకీతో బెదిరించిన వ్యక్తికి మూడేళ్ల జైలు

**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)** తుపాకీతో చంపుతానని బెదిరించిన వ్యక్తికి మూడేళ్ల సాధారణ జైలుశిక్షతోపాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.నిరోష సోమవారం తీర్పునిచ్చింది. సీఐ ప్రమోదారావు కథనం ప్రకారం.. జిల్లాకేంద్రంలోని కాలేజీ రోడ్ మధ్యప్రదేశ్కు చెందిన వినోద్ మహార్ పానీపూరి బండి నిర్వహిస్తున్నాడు. అతని వద్ద మధ్యప్రదేశ్‌కు చెందిన గ్యాప్రసాద్ అలియాస్ రాజు కొంతకాలం పనిచేసి మానేశాడు. 2016 నవంబర్ 12న ఇద్దరి మధ్య లావాదేవీల విషయంలో గొడవపడ్డారు. రాజు తుపాకీతో చంపుతానని బెదిరించడంతో వినోదమహార్ అదేనెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి సీఐ డి.సుధాకర్ కేసు దర్యాప్తు చేపట్టి రాజును రిమాండ్కు తరలించి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.రవీందర్ సాక్షులను విచారించి నేరం రుజువు చేశారు. నిందితుడు రాజుకు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చింది.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు



**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని, అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో మహాప్రస్థానం, మాతాశిశు ఆరోగ్య కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాలు, మార్కెట్లోని రోడ్ల వెడల్పు పనులు అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్వన్గా నిలుపుతాననే హామీ ఇచ్చానని, నిలబట్టుకునేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నానని అన్నారు. మార్కెట్లో రోడ్ల వెడల్పుతో వచ్చే 30ఏళ్ల వరకు ఈ ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని, రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని అడ్డుకునేందుకు యత్నిస్తున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని అడ్డంకులను సృష్టించినా ఈ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పనులు చేపడుతానని స్పష్టం చేశారు.



## ఖందేవుని ఆలయంలో ఎంపీ నగేష్ పూజలు

**నార్నూర్,జనవరి 27 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని తొడసం వంశీయుల ఆరాధ్య దైవం ఖందేవుని ఆలయంలో ఎంపీ గోడం నగేశ్ సోమవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఖందేవ్ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. మహాపూజ కోసం తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటానన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి రాథోడ్, ఆలయ కమిటీ చైర్మన్ తొడసం నాగోరావు, బీజేపీ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యకుడు జ్ఞానోబా పుస్కర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, చంద్రహరి ఉన్నారు.

## గంజాయి మొక్కల పెంపకం

**వేమనపల్లి, జనవరి 27 (ప్రభాత సమాచారం)** రైతు తన పెరటిలో రెండు గంజాయి మొక్కలు పెంచి పోలీసులకు దొరికిపోయాడు. నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్ కథనం ప్రకారం.. వేమనపల్లికి చెందిన రైతు తెల్గ నారాయణ తన ఇంటి వెనుకాల ఉన్న గంజాయి మొక్కలు నాటాడు. నిత్యం గంజాయి సేవిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై సోమవారం ఆయన ఇంటికి వెళ్లి తనిఖీ చేశారు. నారాయణ వద్ద ఉన్న 584 గ్రాముల ఎండు గంజాయితోపాటు ఒక చెట్టును స్వాధీనం చేసుకున్నారు. పక్వానికి వచ్చిన చెట్టును పీకి వేసి లుంగీలో మూటగట్టి గడ్డివాములో దాచి ఉంచినట్లు తెలిపారు. గంజాయి మొక్కగా ఏవో వీరన్న గుర్తించారు. దీని విలువ రూ.10 వేలు, ఎండు గంజాయి రూ.14,600 ఉంటుందని ఎస్సై తెలిపారు. నారాయణను అదుపులో తీసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## స్కీంల పేరిట మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

**జన్నారం, జనవరి 27 (ప్రభాత సమాచారం)** స్కీంలో పెట్టుబడి పెడితే అనేక లాభాలు వస్తాయని మోసగించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాడి మురళిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి యాదయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో ని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మురళి విధులు నిర్వర్తిస్తున్నాడు. తన్విత ఆయుర్వేదిక్ స్కీంలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తున్నాయని నమ్మబలికాడు. దీంతో కలమడుగు పాఠశాలకు చెందిన మరో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మామిడి నర్సయ్య రూ.24 లక్షలు ఇచ్చాడు. లాభాలు రాకపోవడం, డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 14న మురళిపై కేసు నమోదు కాగా... 245 అరెస్టు. చేశారు. మురళి లక్సెట్టిపేట సబ్జైలులో ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న ఇచ్చిన నివేదిక ఆధారంగా అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## విధులు బహిష్కరించిన ఆర్టీసీ టిమ్ డ్రైవర్లు

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న టిమ్ డ్రైవర్లు సోమవారం ఉదయం విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ నుంచి హైదరాబాద్కు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులకు 3 మస్టర్లు ఇవ్వాల్సి ఉండగా రెండే ఇస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. డ్రైవర్లు విధులు బహిష్కరించడంతో ఉదయం 5, 6, 7 గంటలకు వెళ్లాల్సిన సూపర్ లగ్జరీ బస్సులు నిలిచిపోయాయి. డీసీ సీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు డిపోకు చేరుకుని డీఎం విశ్వనాథ్ మాట్లాడారు. సమస్యల పరిష్కారంకోసం తనవంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఐవైఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి చిరంజీవి వారికి, తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**మందమర్రి, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలోని సిఈఆర్ క్లబ్‌లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం పాల్గొని తమ పాటల ద్వారా వాహనదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు, మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## స్వర్ణ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలి

**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
స్వర్ణ ప్రాజెక్టు నుంచి సాగు నీటిని విడుదల చేయాలని వెంగవాపేట్, తల్వేద, చిట్యాల్ గ్రామాల రైతులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావును కోరారు. ఈమేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేస్తే యాసంగి పంటలు వేసుకుంటామని తెలిపారు. స్పందించిన డీసీసీ అధ్యక్షుడు వెంటనే ఇరిగేషన్ ఏఈతో మాట్లాడి సాగునీటిని విడుదల చేయాలని సూచించారు. రైతులు శ్రీహరిరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆష్ట ఘటనపై చలించిన తహశీల్దార్



**ముథోల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో రెండు రోజుల క్రితం తల్లిని కొడుకు చంపటంతో నిందితుడు పిల్లలు ఆనాదలుగా మారారు. దీంతో ఈవిషయం తెలుసుకున్న తహశీల్దార్ శ్రీకాంత్, తన సిబ్బందితో సోమవారం గ్రామానికి వచ్చి అనాథ అయిన పిల్లల ఘోరమైన స్థితిని చూసి చలించిపోయారు. రేషన్ కార్డులో ఇబ్బందుల విషయంలో అక్కడే సంతకం చేసి రేషన్ కార్డుకు లెటర్ ఇచ్చారు. అంతే గాకుండా తహశీల్దార్ తనవంతుగా పిల్లలకు రూ.5000 నగదు తోపాటు 25 కేజీల బియ్యాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. పిల్లల చదువుల విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, యువ నాయకుడు రావుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మైకేల్ యార్క్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేసిన మైకేల్ యార్క్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని గిన్నెదరిలో మైకేల్ యార్క్ 82వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడన్నారు. ఆదివాసీల జీవన స్థితిగతులపై డాక్యుమెంటరీ రూపొందించి బీబీసీ చానల్లో ప్రసారం చేయించాడన్నారు. కార్యక్రమంలో డీటీడీవో రమాదేవి, మాజీ ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, మాజీ జెడ్పీటీసీ వెడ్మ కమల, జీసీడీవో శంకుతల, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమవసతిగృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమారం జిల్లాకేంద్రంలోని గోడవెల్లి ఎంజీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, సరుకుల నిలువ, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం తోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. వంట సమయంలో తాజాకూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలన్నారు. పది, ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేకదృష్టి సారించాలని, ప్రణాళికబద్ధంగా సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు.

## గిరిజనులకు అన్యాయం జరిగితే సహించం



**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
కుమురంభీం వారసులైన గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సోమవారం భూనిర్వాసిత రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. మాట్లాడుతూ తిర్యాణి మండలం మంగి శివారు ఎర్రబండ గ్రామానికి చెందిన గిరిజన రైతులు 40 ఏళ్లుగా కాస్తు, కబ్జాలో ఉన్న భూములను సాగు చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు వాటికి పట్టాలు మంజూరు చేశారన్నారు. సదరు పట్టాలను తహసీల్దార్ రద్దు చేస్తామనడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారన్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుల భూములు ఆన్లైన్ నుంచి తొలగించారన్నారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతులు కనక జను, మర్సుకోల బొజ్జిరావు, ఆత్రం ఆత్మారావు, కొర్వేత దేవ్, చిత్రూ, మాన్కు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ప్రారంభమైన ‘సీఎం ప్రజావాణి’

### తొలిరోజు 85 దరఖాస్తులు



**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లాలో ‘సీఎం ప్రజావాణి’ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టింది. ఈ కార్యక్రమం సోమవారం జిల్లాలోని 17 మండలాల్లో ప్రారంభమైంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో తొలి రోజు నామమాత్రంగానే అర్జీలు అందాయి. గ్రామీణాభివృద్ధి, సెర్ఫ్, పౌరసరఫరాలు, గృహనిర్మాణం, వ్యవసాయం, గిరిజన సంక్షేమం, విద్యుత్, రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలోని సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు. తొలిరోజు అందిన అర్జీలను స్వీకరించిన అధికారులు వెంటనే దరఖాస్తుదారులకు రశీదులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 85 దరఖాస్తులు అందినట్లు కార్యక్రమ నోడల్ అధికారి, జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి తెలిపారు.

**అర్జీలు స్వీకరించి.. సమస్యలు ఆలకించి..**
మూడు వారాల విరామం అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి సోమవారం తిరిగి ప్రారంభమైంది. కలెక్టర్ రాజర్షిషా అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి నిర్వహించారు. ఈ వారం అర్జీదారులు అంతంత మాత్రంగానే హాజరయ్యారు. వారి నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## రన్నింగ్ బైక్‌లో చెలరేగిన మంటలు

### తప్పిన ప్రాణాపాయం

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన వికలాంగుడు వెలుపుల అంకన్న రన్నింగ్ బైక్ లో మంటలు చెలరేగి బైక్ దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి ఆసిఫాబాద్ నుంచి బురుగూడ వెళ్తున్న క్రమంలో ఆదర్శ పాఠశాల సమీపంలో రన్నింగ్ బైక్‌లో ప్రమాదవశాత్తు ఒక్క సారిగా మంటలు వ్యాపించడంతో బాధితుడు గమనించి బైక్ పార్కింగ్ చేసి కిందిదిగి అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించగా అప్పటికే బైక్ దగ్ధమై ప్రాణాపాయం తప్పింది.

# దారులన్నీ... కేస్లాపూర్ వైపే...!

నాగోబా.. ఆదివాసీల ఆరాధ్యదైవం. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరించుకుని మంగళవారం రాత్రి 10:30 గంటలకు పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే జాతర ఫిబ్రవరి 4వరకు కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ఈ నెల 31న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి ఇద్దరు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారు. ఆలయ సమీపంలో హెలీప్యాడ్ను సైతం సిద్ధం చేశారు. మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.








- దక్కన్‌పీఠ భూమి గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా
- నేడు రాత్రి నాగోబాకు మహాపూజ
- కొండకోనల్లో వెలసిన నాగోబా
- ఇప్పటికే చేరుకున్న మెస్రం వంశీయులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 31న ఆలయ ఆవరణలో దర్బార్
- హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ
- తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల తరలిరానున్న భక్తులు
- 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- 100 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- నాగోబా జాతర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

నాగోబా.. ఆదివాసీల ఆరాధ్యదైవం. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి షురూ కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరించుకుని మంగళవారం రాత్రి 10:30 గంటలకు పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే జాతర ఫిబ్రవరి 4వరకు కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 31న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి ఇద్దరు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారు. ఆలయ సమీపంలో హెలీప్యాడ్ను సైతం సిద్ధం చేశారు. మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నేటి సంప్రదాయ పూజలివే..**

ఇప్పటికే కేస్లాపూర్లోని మర్రి చెట్టు వద్దకు చేరుకున్న మెస్రం వంశీయులు మూడు రోజులుగా ప్ర త్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నాగోబా మురాడి నుంచి వంశ పెద్దలు నాగోబా ప్రతిమలు, పూజ సామగ్రితో శోభాయాత్రగా ఆలయానికి చేరుకుంటారు. 22 కితలకు చెందిన వంశ మహిళలు కుండల్లో కోనెరు నుంచి నీటిని తీసుకువస్తారు. ఆలయం పక్కనే ఉన్న పాత పుట్టను వంశ అల్లుళ్లు తొలగిస్తారు. ఆడపడుచులు కొత్త పుట్టలు తయారు చేస్తారు. అనంతరం ఆ మట్టితో ఉండలు చేసి సతీదేవత ఆలయంలో బౌలను తీర్చిదిద్దుతారు. ఈ ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగుతుంది. అనంతరం గోవడ్ వద్దకు చేరి మహాపూజ, సంప్రదాయ పూజలు నిర్వహిస్తారు.

**మహాపూజ ఇలా..**

సంప్రదాయ పూజలు ముగించాక మెస్రం వంశీయులు హస్తిన మడుగు నుంచి తీసుకువచ్చిన పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకిస్తారు. రాత్రి 10:30 గంటలకు మహాపూజ చేస్తారు. ఈ తంతులో మెస్రం వంశ పెద్దలకు తప్ప ఇత రులకు అనుమతి లేదు. అనంతరం హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులకు హారతి ఇచ్చి జాతర ప్రారంభమైనట్లు వంశీయులు ప్రకటిస్తారు.

**కొత్త కోడళ్ల బేటింగ్...**

రాత్రి ఒంటి గంట తరువాత మెస్రం వంశ కొత్త కోడళ్లతో బేటింగ్ ఉంటుంది. బుధవారం తెల్లవారుజము వరకు కొనసాగుతుంది.

**పూర్తయిన ఏర్పాట్లు...**

జాతరకు సంబంధించి ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. భక్తులు, మెస్రం వంశీయుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులను పలుచోట్ల అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టేలా సిబ్బందిని కేటాయించారు. దర్బార్ హాల్ పక్కన ప్రభుత్వ స్టాళ్లు, గ్రామ పొలిమేరలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్ను ఏర్పాటు చేశారు. ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు ఆదిలాబాద్– ఉట్నూర్ మార్గంలో నడిచే అన్ని బస్సులను వయా కేస్లాపూర్ మీదుగా వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు అర్టీసీ అధికారులు వెల్లడించారు.

జాతరకు 600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. స్థానిక దర్బార్ హాల్లో పోలీసు సిబ్బందితో సోమవారం సాయంత్రం ఆయన సమావేశమయ్యారు. ఏఎస్పీ కాజల్ ఆధ్వర్యంలో ఇద్దరు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, 25 మంది ఎస్సైలతో పాటు సుమారు 600 మంది సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒక డ్రోన్, 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ 24 గంటలు ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. జాతర పరిసర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జాతర ఏర్పాట్లు, పోలీసు క్యాంప్ను పరిశీలించారు. ఆయన వెంట ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్వ్, మెస్రం వంశీయులున్నారు.





# అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ

నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ. ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.





## ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య –సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## ఛత్రపతి శివాజీ సినిమాను అడ్డుకుంటాం
# మహారాష్ట్ర మంత్రి వార్నింగ్

భిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ తన విలక్షణమైన నటనతో మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నారు బాలీవుడ్ నటుడు నితిన్.

గతేడాది సామ్ మానేక్‌షా బయోపిక్‌తో వచ్చి హిట్ అందుకున్న ఈ హీరో తాజాగా మరో బయోపిక్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న తాజా చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ సినిమా విడుదల దగ్గర పడుతున్న సమయంలో సినిమా విడుదలను అడ్డుకుంటామని వార్నింగ్ ఇచ్చాడు మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్. ఈ సినిమా గురించి ఉదయ్ సమంత్ మాట్లాడుతూ.. ఛావాలో ఛత్రపతి శంభాజీ మహరాజ్ డ్యాన్స్ చేస్తున్నాడు. ఛత్రపతి డ్యాన్స్ ఎలా చేస్తాడు. దర్శకుడు ఈ భాగాన్ని కట్ చేయాలి. అనంతరం ఈ సినిమాను చరిత్రకారులకి, పండితులకి చూపించాలి.. వాళ్లు ఈ సినిమా చూసి అభ్యంతరాలు వ్యక్తం చేస్తే విడుదల చేయనివ్వబోం అంటూ చెప్పుకోచ్చాడు. కాగా దీనిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు అతడి కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది మూవీ స్టోరీ. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో ఛావాపై భారీ అంచనాలు ఉన్నాయి.

## టిల్లు బ్యూటీ ఖతర్నాక్ ఫొటో షూట్..!

హీరోయిన్ నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. డీజే టిల్లు సినిమాతో తెలుగులో ఫుల్ పాపులరిటీ దక్కించుకున్న ఈ బ్యూటీ పూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో వచ్చిన మెహబూబా సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ మూవీలో ఆకాశ్ కథానాయకుడిగా నటించి ప్రేక్షకుల్ని మెప్పించార ఇండియా-పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే లవ్ స్టోరీగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.భారత దేశం, పాకిస్తాన్ యుద్ధం కాలంలో మరణించిన ప్రేమ జంట తిరిగి ఈ కాలంలో జన్మించడం అనే స్టోరీతో రూపొందించాడు. ముఖ్యంగా ఈ మూవీ పూరి జగన్నాథ్ సొంత బ్యానర్‌లో నిర్మించడం విశేషం. తర్వాత ఈ బ్యూటీ డీజే టిల్లు మూవీతో ఓవర్ నైట్ ఫుల్ ఫేమ్ దక్కించుకుంది. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. అలాగే డీజే టిల్లుకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ, ప్రిన్స్ సిసిల్, నేహాశెట్టి, బ్రహ్మాజీ, నర్రా శ్రీనివాస్, ప్రగతి, వంటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించి జనాల్ని తమ అద్భుతమైన యాక్టింగ్‌తో కట్టిపడేశారు. అనంతరం నేహా శెట్టి బెదురులంక 'రూల్స్ రంజన్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, టిల్లు స్క్వేర్ వంటి సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. ఈ బ్యూటీ కేవలం తెలుగులోనే కాకుండా ముంగారు మగ 2 అనే కన్నడ సినిమాలోనే కూడా నటించి అక్కడి ప్రేక్షకుల్ని కూడా బాగా ఆకట్టుకుంది. ఇకపోతే తాజాగా ఈ బ్యూటీ ఇన్‌గ్రామ్ వేదికన ఓ పోస్ట్ పెట్టింది. స్టైలిష్ డ్రెస్ ధరించి.. ఎర్రటి పెదాలు, కాటుక కళ్లతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ఫొటోలకు నేహా శెట్టి.. "మూడ్ కేర్ ఫ్రీ" అంటూ ఓ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# వారి ప్రవర్తన బాగాలేదు
## మంచులక్ష్మి

టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడిరది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.







నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్.

## హరిహర వీరమల్లులో..
# బాబీ బాబీ డియోల్ ఫస్ట్‌లుక్

ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధం

**జన్నారం, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తిమ్మాపూర్లో షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధమైంది. వివరాల ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన గోల్కొండవో చమల్లు సోమవారం ఉదయం వ్యవసాయ పనులకు కుటుంబంతో కలిసి వెళ్లాడు. మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగి రేకుల ఇల్లు దగ్ధమైంది. గ్రామస్తులు అందించిన సమాచారంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలార్పారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఆర్ఎస్ఐ భానుచందర్, పంచాయతీ కార్యదర్శి లావణ్య సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో స్టడీ సర్టిఫికెట్లు, రూ. లక్ష నగదు, 2 తులాల బంగారంతోపాటు ఇంటి సామిగ్రి, 4 క్వింటాళ్ల బియ్యం, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ.6 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఫైర్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. బాధితుడికి ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తామన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఒకరి మృతి

**సోన్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఐబీ వద్ద కారు బైకు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందాడు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా మంజులాపూర్ గ్రామానికి చెందిన పోతగౌడ్ (63) సోమవారం గోదావరినది మాదాపూర్ ఘాట్‌కు స్నానం చేసేందుకు బైక్ వెళ్తున్నాడు. ఆర్మూర్ నుంచి నిర్మల్‌కు వస్తున్న కారు డ్రైవర్ మల్లికార్జున్ అతివేగంగా వచ్చి బైకు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రగాయాలైన పోతగౌడ్‌ను అంబులెన్స్‌లో నిర్మల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందాడని ఏఎస్సై షేక్ అహ్మద్ తెలిపారు. సీఐ నవీన్ కుమార్ ఘటనస్థలాన్ని పరిశీలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.



## జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

**చెన్నూరు, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఎల్లక్కపేటలోని ఆది శంకరాచార్య జిన్నింగ్ మిల్లులో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. మిల్లు ఆవరణలో నిల్వ ఉంచిన పత్తి కుప్పలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే చెన్నూర్ ఫైరేషన్కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలార్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మరో ఫైరింజన్ తెప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.



# ఐటీడీఏ ఎదుట గ్రామీణ పేదల సంఘం ధర్నా



**ఉట్నూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

అటవీ భూముల సర్వే పేరుతో గతంలో జరిగిన ఆవకతవకలను సరిచేసి అర్హులందరికీ తక్షణమే పోడు పట్టాలను అందజేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వెంకటాద్రి డిమాండ్ చేశారు. అర్హులైన వారిని పోడు పట్టాలు అందించాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. అనంతరం గ్రీవెన్స్ సెల్ అధికారులకు వినతి పత్రంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు సాగు చేసు కుంటున్న అటవీ భూములకు పట్టాలిచ్చి వారికి భద్రత కల్పించాలన్నారు. పట్టాదారులకు వర్తించే అన్ని రుణసౌకర్యాలను వర్తింపజేసి, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సాగుదారులను పట్టాలు ఇవ్వాలన్నారు. ఉట్నూర్, జన్నారం ప్రాంతంలో ఇండ్లు లేని పేదలు నివసిస్తున్నారని, వారికి ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్లను తక్షణమే బాగు చేసి, అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న వారికి పరిహారం చెల్లించి కు టుంబాలను ఆదుకోవా లన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామీ ణ పేదల సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సోయం జుగాదిరావు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సున్నం రాజమౌళి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు ఇనుముల నరసయ్య, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే సంబాజీ, ఉపాధ్యక్షుడు ధర్మం పటేల్, నవోదయ మహిళా విముక్తి సంఘం జిల్లా అధ్యక్షురాలు సంధ్య రాణి, ఓపిడిఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంబాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ ఎంపిక పోటీలు ప్రారంభం



**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-15 బాలబాలికల ఎంపిక పోటీలను సోమవారం స్థానిక కేజీఏ డిఫెన్స్ అకాడమీ గ్రౌండ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రగ్బీ క్రీడకు ఆదరణ పెరుగుతోందని, అన్ని మండలాల్లో అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై న క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో కేజీఏ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేష్, కోచ్ రమేష్, పీఈటీలు దేవేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ తొలిసారి సరస్వతీ పుష్కరాలు

**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్ల కోసం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ రూ.25 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ సోమవారం ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాగా, సరస్వతీ పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. సరస్వతి నదిని త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" (అదృశ్యనది)గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశి (మిథునరాశి)లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పాటు అయ్యాక.. మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే రావడం ఆసక్తిగా మారింది. అందుకే ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.



### దేశంలోనే రెండో

## అతిపెద్ద జాతర

**తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నిర్వహించాలి**

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

ఆదిమ గిరిజనుల ప్రాచీన సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా జాతర ఉత్సవాలకు ప్రారంభ సూచకంగా నిర్వహించే మహాపూజను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. నాగోబా జాతరను పురస్కరించుకుని గిరిజనులు అత్యంత నిష్టతో ఆచరించే పూజా విధానం గొప్పదని మంత్రి అన్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు 8 రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నిర్వహించే ఆదిశేషుని నాగోబా జాతర దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చిపెట్టిందని మంత్రి సురేఖ అన్నారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి జాతరకు తరలి వచ్చే గిరిజన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. నాగోబా దయతో రాష్ట్రం పాడిపంటలతో వర్ధిల్లాలని, సదా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. కాగా, ములుగు జిల్లాలోని సమ్మక్క-సారక్క జాతర ఆదివాసీల తెగువకు ప్రతీకైతే.. ఆదిలాబాద్ జిల్లాలోని నాగోబా జాతర వారి సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపడుతుంది. ప్రతి ఏటా పుష్యమి నెలవంక రెండో రోజున చెకడ పేరిట నిర్వహించే ప్రచారంతో జాతర ప్రారంభమవుతుంది. పుష్యమి అమవాస్య అర్ధరాత్రి జరిపే మహాపూజతో ప్రజ్వలితమవుతుంది. అంతటి ప్రాశస్త్యం కలిగిన నాగోబా జాతర నిర్వహణకు ప్రభుత్వాలు అందించే తోడ్పాటు కీలకం. నేడు మహాపూజతో ఈ మహా జాతర ప్రారంభం కాబోతోంది.

# దర్బార్‌కు మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాక






**ఇంద్రవెల్లి, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
దక్కన్ పీఠభూమి ఆదివాసీలకు ఆరాధ్య దైవమైన నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం రాత్రి నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహిస్తారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయంలో మాజీ ఎంపీ సోయం బాపురావుతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన బారికెట్లను, మెస్రం వంశీయుల

## కేస్లాపూర్‌లో నాగోబా జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కోనేరును, ఆలయ పరిసరాలను పరిశీలించారు. మర్రి చెట్టు వద్ద బస చేసిన మెస్రం వంశీయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ మహా జాతరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి సితక్కలతో పాటు పలువురు మంత్రుల రానున్నట్లు తెలిపారు. రేపటి నుండి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 11న మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ ఉట్నూర్‌కు రాక



**ఉట్నూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ ఉట్నూర్‌కు రానున్నారు. 'వెడ్మ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న కేబి కాంప్లెక్స్ క్రీడా మైదానంలో జరిగే కార్యక్రమంలో విద్యార్థులకు మోటివేట్ చేయ నున్నారు. ఈ విషయాన్నీ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలోనే వెడ్మ ఫౌండేషన్ ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువతి యువకులు విద్యార్థులు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# 31న విద్యాసంస్థలకు సెలవు

**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
కేస్లాపూర్ నాగోబా జాతర సందర్భంగా ఈ నెల 31న దర్బార్ పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆదిలాబాద్ జిల్లాలో లోకల్ హాలిడే గా ప్రకటిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను నాణ్యతతో నిర్మించాలి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను నాణ్యతతో నిర్మించి అందరికీ ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకే మొదటగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని, శిథిలావస్థకు చేరిన ఇండ్లతో పాటు పెంకుటిల్లు, కట్టెలతో నిర్మించిన వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలెవరూ ఆందోళన చెందొద్దన్నారు. అనంతరం ఉట్నూర్ మండలంలోని దంతన్ పల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వ పథకాలకై గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పారదర్శకంగా నాలుగు సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని, ఎవరికీ అన్యాయం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రజలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, ప్రతి పేదవాడికి 100శాతం సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

## బీసీలు రాజ్యాధికారంలోకి రావాలి..
## ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ.పాల్
## తాజా మాజీ సర్పంచులతో సమావేశం



**నిర్మల్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
సర్పంచ్‌లుగా ప్రజాశాంతి పార్టీ తరపున నిలబడి గెలిస్తే ఆ గ్రామాన్ని వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏ.పాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో తాజా మాజీ సర్పంచులతో సోమవారం సమావేశం నిర్వహించారు. వారికి రావాల్సిన బిల్లులపై చర్చించారు. పెండింగ్ బిల్లుల విడుదలకు కృషి చేస్తానన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నిర్మల్ జిల్లాగా ఏర్పడినా గ్రామాలు, మండలాల అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు అప్పుల పాలయ్యారని తెలిపారు. బంగారు తెలంగాణ అన్న కేసీఆర్ తెలంగాణను దోచుకున్నారన్నారు. ఎప్పుడూ రెడ్లు, రావులకే అధికారం ఇద్దామా అని ప్రశ్నించారు. బీసీలకు అధికారం వచ్చేలా ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. కేటీఆర్, రేవంత్ కొట్టు కోవడంతిట్టుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అనంతరం ప్రజాశాంతి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.



# మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా కలెక్టర్



**మంచిర్యాల, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మున్సిపాల్టీల ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం బా ధ్యతలు చేపట్టారు. బల్దియాల పాలకవర్గ పదవీ కాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికా రులను నియమించిన విషయం తెలిసిందే. మందమర్రి మున్సిపాల్టీకి ఎన్నికలు లేక ప్రత్యేక అధికారి పాలనలో కొనసాగుతుండగా.. నస్పూర్ మున్సిపాల్టీని మంచిర్యాలలో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుండడంతో ప్రత్యేక అధికారి పాలనలో మినహాయించారు. మంచిర్యాల, లక్సెట్టిపేట, క్యాతన్పల్లి, బెల్లంపల్లి, చెన్నూరు మున్సిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రత్యేక అధికా రిగా బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్కు ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలూ ఉండడంతో మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను మంచిర్యాల, బెల్లంపల్లి, క్యా తనపల్లి, లక్సెట్టిపేట, చెన్నూర్ కమిషనర్లు మారుతిప్రసాద్, శ్రీనివాస్, రాజు, రాజశేఖర్, మురళీకృష్ణ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నాగోబా జాతర శుభాకాంక్షలు
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఇంద్రవెల్లి, జనవరి 27 (ప్రభాత సమాచారం)**
దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరైన నాగోబా జాతర సందర్భంగా భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మెస్రం వంశస్థుల ఆధ్వర్యంలో జరిగే నాగో బా జాతరను ఐదు రోజుల పాటు వేడుకగా సాగుతుందని, భక్తులు నాగోబాను దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అధికారికంగా నిర్వహిస్తున్న జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.